# ఖానాపూర్ మున్సిపల్‌పై కాషాయపు జెండా





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 6 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## జిల్లాలో ఘనంగా బాబు జాగ్జీ వన్ రామ్ జయంతి వేడుకలు





మాజీ ఉప ప్రధాని, బాబు జగ్ జ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలు పు నిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీ యూ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కా ర్యక్రమానికి ఆదిలాబాదు పా ర్లమెంటు సభ్యులు గోడం నగే ష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజ న్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



# ఉద్యోగుల ఆరోగ్యం, ఐక్యత పెంపొందించడంలో క్రీడలు కీలకం”

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఆర్కే-7 గనిలో కార్మికుల కోసం నిర్వహిస్తున్న వన్ డే క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు సారథ్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్కే-7 గని క్రీడల సమన్వయకర్త, పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ ముఖ్య అతిథి డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు బ్యాట్ అందజేయగా, జెట్టి శంకర్ రావుకు బాల్ అందజేసి వారితో బ్యాటింగ్, బౌలింగ్ చేపింపజేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథి స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం మరియు ఐక్యత పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం



## సోనాలలో ఘనంగా నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి.



భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో అణగారిన వర్గాలకు కులావివక్ష నిర్మూలనకు బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం ఆయన పోరాడిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ప్రశాంత్, స్వామి, మహేష్, దినేష్, రాజారాం, సంతోష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసిన మోర్ఖండి గ్రామస్తులు

-ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని విన్నపం



**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** మండలంలోని మోర్ఖండి గ్రామస్తులు ఆదివారం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి పిప్రి గ్రామానికి రానున్న నేపథ్యంలో, తమ ప్రాంతంలోని దీర్ఘకాలిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న బరంపూర్ నుండి మోర్ఖండి వరకు ఉన్న రహదారి సమస్యను పరిష్కరించాలి. అటవీ అనుమతులు: ఈ రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా మారిన అటవీ శాఖ అనుమతుల గురించి ముఖ్యమంత్రితో ప్రస్తావించి, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. గ్రామస్తుల విన్నపంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేళ్లు, యువకులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో , ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరి శీలించారు. సభా ప్రాంగణం, పార్కింగ్, భద్రతా ఏర్పా ట్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, కార్యక్రమం జయప్రదం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, వివిధ శాఖల అధికారు లు, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



ఖానాపూర్ ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి )భారత దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడు మాజీ ఉప ప్రధాన మంత్రి, భారతదేశ మొట్ట మొదటి కార్మిక శాఖ మాత్యులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆయన చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పోలీసు అధికారులకు సూచించారు.

## సీఎం బాసర క్షేత్ర పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు

**500 మందితో పకడ్బందీ పోలీసు బందోబస్తు**

**సీఎం బందోబస్తు ఉద్దేశించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 5 ,( ప్రజాజ్యోతి ).** రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ పర్యటన సందర్భంగా బాసర గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఉద్దేశించి మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బందోబస్తునుద్దేశించి మాట్లాడుతూ విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బందికి విధులపై స్పష్టమైన సూచనలు, దిశా నిర్దేశాలు జారీ చేశారు. బాసర ఆలయ పరిసరాల్లో పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పర్యటన మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. డ్రోన్ కెమెరాలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రూట్ సెక్యూరిటీ, కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డిఎస్పీలు రాములు, శ్రీనివాస్,ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు,పోలీసు అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్05(ప్రజాజ్యోతి)**14 ఏళ్లు నిండిన బాలికలు హెచ్‌పీవీ (హెచ్.పి.వి) వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు పేర్కొన్నారు. ఆదివారం అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి.నందు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అక్బర్ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై రూపొందించిన పోస్టర్‌ను రఘునాథ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సత్కరించారు. అనంతరం బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ ముఖేష్ గౌడ్ ఆధ్వర్యంలో సి.ఎం.ఆర్ కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోడ జనార్దన్ పాల్గొన్నారు. రహీమ్ బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం విజయవంతమైంది. సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సోనాలా అభివృద్ధి: తులా అరుణ్



**సోనాలా ఏప్రిల్ 05: ( ప్రజా జ్యోతి )** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలంగాణ కాంగ్రెస్ విచార విభాగ కన్వీనర్ తులా అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక చట్ల ఉమేష్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒకే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, వెనుకబడిన ఈ జిల్లాను అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వందలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగానే ఈ నెల 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పిప్రి గ్రామంలో పర్యటించి, బోథ్ మరియు ఆదిలాబాద్ నియోజక వర్గాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చేపట్టనున్న కొన్ని కీలక పనుల వివరాలను ఆయన వెల్లడించారు: కుచులాపూర్, ధనూర్, కుప్తి ప్రాంతాల్లో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం. దీని కోసం సుమారు 9.00 కోట్లు (900.45 లక్షలు) కేటాయించడం జరిగింది. పీఎంజీఎస్‌వై-పథకం కింద కొండాపూర్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం. దీని అంచనా వ్యయం 13.46 కోట్లు.వెనుకబడిన ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమంలో ప్రాణాలపణం పెట్టిన అశోక్‌కు గౌరవం ఎక్కడ?

అమర నిరాహార దీక్ష చేసిన యోధుడికి ఇంకా న్యాయం లేదు

తెలంగాణ కోసం పోరాడిన అశోక్‌ను గుర్తించాలి

ఉద్యమ యోధులకు న్యాయం చేయాలి: స్థానికుల డిమాండ్

రాష్ట్రం ఏర్పడినా యోధుడికి గుర్తింపు రాలేదు

అశోక్ సేవలను గుర్తించాలని ప్రజాసంఘాల పిలుపు

తెలంగాణ ఉద్యమ త్యాగాలకు గౌరవం కల్పించాలి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ యోధుడు ఏరాబోతు అశోక్‌కు తగిన గుర్తింపు కల్పించాలని స్థానికులు, ఉద్యమకారులు, పలు ప్రజాసంఘాల నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన దీర్ఘకాలిక ఉద్యమంలో ఆయన విశేష పాత్ర పోషించినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ కోసం అమర నిరాహార దీక్ష చేపట్టి, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఆయన త్యాగం ఉద్యమ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిందని గుర్తుచేశారు. ఉద్యమ కాలంలో తీవ్ర ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా, తెలంగాణ సాధనే లక్ష్యంగా అశోక్ చేసిన పోరాటం యువతకు ప్రేరణగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు. ఆయన చూపిన పట్టుదల, ధైర్యసాహసాలు, అంకితభావం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా కేంద్రం వరకు ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమంలో పాల్గొన్న పలువురికి ప్రభుత్వం వివిధ రకాలుగా గుర్తింపు, పదవులు, ఆర్థిక సహాయం అందించినప్పటికీ, ఏరాబోతు అశోక్ వంటి నిజమైన ఉద్యమ యోధులు ఇంకా గుర్తింపుకు నోచుకోకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో ప్రాణత్యాగానికి సిద్ధమైన వ్యక్తికి ఇప్పటివరకు ఎలాంటి సహాయం అందకపోవడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ఉద్యమ యోధులను గౌరవించడం, వారి త్యాగాలను గుర్తించడం ఏ ప్రభుత్వానికైనా నైతిక బాధ్యత అని ప్రజా సంఘాలు పేర్కొన్నాయి. తెలంగాణ కోసం పోరాడిన వారి సేవలను విస్మరించడం సమంజసం కాదని, వారిని గౌరవించడం ద్వారా మాత్రమే ఉద్యమ ఆత్మను నిలబెట్టగలమని అన్నారు. అదేవిధంగా, ఇలాంటి యోధులకు గుర్తింపు ఇవ్వడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఏరాబోతు అశోక్ సేవలను అధికారికంగా గుర్తించాలని, ఆయనకు తగిన గౌరవం, ప్రభుత్వ పదవి లేదా ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే ప్రత్యేక పథకాల ద్వారా ఉద్యమ యోధుల సంక్షేమాన్ని పరిరక్షించాలని సూచించారు. ఇకపై అయినా ప్రభుత్వం ఇలాంటి నిజమైన ఉద్యమ యోధుల సమస్యలను గుర్తించి, వారికి న్యాయం చేయాలని, తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఉద్యమకారులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన వారి త్యాగాలు వృథా కాకూడదని, వారి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 5,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ఉప ప్రధానిగా, వివిధ కీలక పదవుల్లో సేవలందించిన డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అహర్నిశలు శ్రమించారని, అంటరానితన నిర్మూలన కోసం ప్రజలను సంఘటితం చేస్తూ పోరాడారని చెప్పారు. కేంద్ర వ్యవసాయ, కార్మిక, ఆహారం, ఉపాధి పునరావాసం, రవాణా, తంతి తపాలా, రైల్వే, రక్షణ శాఖల క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా ఆయన దేశానికి ఎనలేని సేవలు అందించారని వివరించారు. సమాజంలో ఉన్న అసమానతలను ముందుగానే గ్రహించి తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారని, వర్ణవ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూ, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ఫలాలను నేడు అందరంఅను భవిస్తున్నామని అన్నారు. మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, వారి జీవిత చరిత్రలు భావితరాలకు చేరేలా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్బంధంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 5 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావును విశాల పట్టణంలోని ఎల్ఐసి కాలనీలో ఉన్న ఆయన నివాసము లో పోలీసులు గృహనిర్బంధం చేశారు. మంచిర్యాల ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు ఆయన నివాసానికి చేరుకుని ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా హౌస్ అరెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. ప్రజల తరఫున న్యాయం కోసం పోరాడితే అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఎన్ని కుట్రలు చేసినా చివరికి ధర్మమే విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు బీఆర్ ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దుర్వినియోగ పాలనకు ముగింపు పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ





**మంచిర్యాల, 5,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు ముల్కల మల్లారెడ్డి తన స్వగృహంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో త్యాగాల ఫలితంగా భారతీయ జనతా పార్టీ ఈరోజు దేశాన్ని పరిపాలించే స్థాయికి ఎదిగిందని అన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయుల సిద్ధాంతాలే పార్టీకి బలమని, వాటి ఆధారంగానే బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు. తన ఆరోగ్యం సహకరించకపోయినా, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి శ్వాస వరకు పార్టీ కోసం కృషి చేస్తానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. అలాగే పార్టీ కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై స్పందించి, ప్రజలతో మమేకమై తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోలి రాము, మున్నరాజ్ సిసోడియా, కాసెట్టి నాగేశ్వరరావు, తుల మధుసూదన్ రావు, లింగన్నపేట విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ పెన్షన్ స్కీం బలోపేతం అవసరం

**కనీస పెన్షన్ 10 వేలకు పెంచాలి**

**అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్**

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** బొగ్గు గనుల కార్మికుల వృద్ధాప్య భద్రత కోసం అమలులో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ స్కీంను తక్షణమే బలోపేతం చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గనికార్మికులు ఉద్యోగ విరమణ తర్వాత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1948లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, 1971లో ఫ్యామిలీ పెన్షన్ స్కీం అమలులోకి వచ్చినప్పటికీ, పూర్తి స్థాయి వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థ 1998లోనే అందు బాటులోకి వచ్చిందన్నారు. కార్మికుల దీర్ఘకాల పోరాట ఫలితంగానే కోల్ మైన్స్ పెన్షన్ స్కీం ప్రారంభమై నెలవారీ పెన్షన్ అందించే విధానం ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే, ఈ స్కీం కోసం ప్రత్యేక నిధి సృష్టించకపోవడం, ఉద్యోగి-యాజమాన్యం కాంట్రిబ్యూషన్ తక్కువగా ఉండటం, కేంద్ర ప్రభుత్వ వాటా స్వల్పంగా ఉండటం వల్ల ప్రస్తుతం ఫండ్ బలహీన స్థితిలో ఉందన్నారు. ప్రస్తుతం ఉద్యోగి, యాజమాన్యం కలిపి సుమారు 2.33 శాతం, కేంద్ర ప్రభుత్వం 1.16 శాతం మాత్రమే కాంట్రిబ్యూషన్ అందిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం కోల్ ఇండియా, సింగరేణి సంస్థల పరిధిలో ఉన్న లక్షలాది పెన్షనర్లు నెలకు కేవలం 1000 నుండి 3000 వరకు మాత్రమే పొందుతూ జీవనం సాగిస్తున్నారని, ద్రవ్యోల్బణం పెరగడం, వైద్య ఖర్చులు అధికం కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. డియర్‌నెస్ అలవెన్స్ లేకపోవడం, పెన్షన్ పెంపులు లేకపోవడం, చెల్లింపుల్లో ఆలస్యం సమస్యలను మరింత తీవ్రమం చేస్తున్నాయని అన్నారు. 2025--26 కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం, పెన్షన్ ఫండ్‌కు సంవత్సరానికి సుమారు 5,600 కోట్లు ఆదాయం వస్తుండగా, ఖర్చు 6,400 నుండి 6,500 కోట్ల వరకు ఉండడం వల్ల ప్రతి సంవత్సరం లోటు ఏర్పడుతోందన్నారు. అంచనా ప్రకారం వార్షిక లోటు సుమారు 240 కోట్లు ఉండగా, మొత్తం దీర్ఘకాల లోటు 26,000 కోట్ల వరకు చేరినట్లు వెల్లడించారు. ఇది భవిష్యత్తులో పెన్షన్ వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బొగ్గు లెవిని 20 నుండి కనీసం 100కు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించాలని, కనీస పెన్షన్‌ను 10,000గా నిర్ణయించాలని, డియర్‌నెస్ అలవెన్స్ అమలు చేయాలని, కాంట్రిబ్యూషన్ శాతం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్ ఫండ్ బలోపేతానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు గనుల కార్మికులు దేశాన్ని వెలిగించారని, వారి వృద్ధాప్యం చీకటిలో మిగలకూడదని వేణుమాధవ్ పేర్కొన్నారు. కార్మికుల సేవలకు తగిన గౌరవం ఇవ్వాలంటే పెన్షన్ భద్రతను బలోపేతం చేయడం అత్యవసరమని ఆయన అన్నారు.



# బడుగు వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన జగజీవన్ రామ్

**కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితం చేసిన జగజీవన్ రామ్ సేవలను స్మరణ జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఉపప్రధాని బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎమెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ దేవిడ్, ఆర్డీవో లోకేశ్వరరావు పాల్గొన్నారు. కలెక్టర్ గుర్తు చేశారు, బాబు జగజీవన్ రామ్ తన జీవితాన్ని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారని. ఎమెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, ఆయన ఆశయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ దేవిడ్ బాబు జగజీవన్ రామ్ 14 ఏళ్ల వయసులో అసమానతలపై పోరాడి, 32 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా సేవ చేసిన నాయకుడని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికి ఆదర్శం.



**జన్నారం,ఏప్రిల్5(ప్రజాజ్యోతి)** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికి ఆదర్శమని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్ అన్నారు. మండల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు ఉన్నతంగా ఎదుగాలని,బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన గొప్ప పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అయన జయంతి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి గా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ అవార్డు గ్రహిత, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడి పెల్లి ఇంద్రయ్య, ఎఎస్ఆర్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాదావత్ ప్రకాష్ నాయక్, నేతకానీ మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత,మామిడి విజయ్,దుమల్ల ప్రశాంత్, ముల్కల్ల ప్రభాకర్,పులిశెట్టి శ్రీనివాస్, మండల అంబేద్కర్ వాదులు అబ్దుల్ ముజ్జు,జాడి వెంకట్, బలవేణి రవి, దుమల్ల రెడ్డి, దుర్గం లక్ష్మన్,దుమల్ల అరుణ్, దుమల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యం, ఐక్యత పెంపొందించడంలో క్రీడలు కీలకం"



తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్



**మంచిర్యాల,5, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఆర్కే-7 గనిలో కార్మికుల కోసం నిర్వహిస్తున్న వన్ డే క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు సారథ్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్కే-7 గని క్రీడల సమన్వయకర్త, పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ ముఖ్య అతిథి డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు బ్యాట్ అందజేయగా, జెట్టి శంకర్ రావుకు బాల్ అందజేసి వారితో బ్యాటింగ్, బౌలింగ్ చేపింపజేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథి స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం మరియు ఐక్యత పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్యం, క్రీడా ప్రోత్సాహానికి ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య సేవలు మరియు పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వంతో వివిధ స్థాయిల్లో చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో రీజియన్ వారీగా, సంస్థ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించి యువ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ మరియు కోల్ ఇండియా స్థాయిలో రాణించేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారులకు అవసరమైన యూనిఫాంలు, క్రీడా సామగ్రి మరియు సదుపాయాల మెరుగుదలకు యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, జట్టు భావనతో ముందుకు సాగాలని డాక్టర్ బి. జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతరం విజేతలైన ఆర్కే-7 గని 'సి' రిలే జట్టు మరియు ఇంజనీరింగ్ సెక్షన్ జట్టుకు అతిథులు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీమ్ రావు, కలవేని శ్యామ్, గరిగస్వామి, పి. తిరుపతి రాజు, భీమ్ రవి, ప్రవీణ్, జీవన్ రావు తదితరులు, ఆర్కే-7 గని అన్ని షిఫ్ట్‌ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధం

**లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 5 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించ డం చట్టవిరుద్ధమని రామగుం డం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పీసీపీఎన్డీటీ చట్టాన్ని కట్టుదిట్టం గా అమలు చేస్తున్నట్లు తెలి పారు. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు చట్టబద్ధమైన నమోదు ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. నియమాలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటిసారి నేరం చేస్తే మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. అదే నేరం పునరావృతమైతే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 50 వేల వరకు లేదా అంతకు మించి జరిమానా విధిస్తారని వివరించారు.అలాగే, సంబంధిత వైద్యులు లేదా సిబ్బంది చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి వైద్య అనుమతిపత్రాన్ని సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేసే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

**ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా సభ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా బోథ్ నియోజకవర్గం లోని పిప్పిరి గ్రామంలో నేడు సోమవారం జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంచిర్యాల శాసన సభ్యు లు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు మాట్లాడుతూ, ముఖ్య మంత్రి బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సహకరించాలని కోరారు. ప్రజా పాలన ఉత్సవాలు ప్రజలతో ప్రభుత్వానికి ఉన్న అనుబంధాన్ని మరింత బలపరుస్తాయన్నారు.అనంతరం పోలీసు అధికారులతో సమావే శమై, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఆదిలా బాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే.



**జన్నారం,ఏప్రిల్5(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో ఆదివారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ చదివిన చిన్నారులకు వచ్చే ఏడాది మొదటి తరగతి లోకి ప్రవేశిస్తున్నందున,వారికి పాఠశాల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లతో ప్రత్యేక ఆకర్షణీయమైన దుస్తులతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారుల ను ఉత్సాహపరిచేందుకు, ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్ర మాలను నిర్వహించడం అభినందనీయమ న్నారు. మారుమూల గ్రామాల్లోని వివేకానంద పాఠశాల విద్యార్థులకు మంచి చదువు తోపాటు మంచి నడవడిక నేర్పించడం అభినందనీయమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జీలు తిరుపతి, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హెచ్ పి వి వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలి

**రఘునాథ్ వెరవెల్లి, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హెచ్ పి వి వ్యాక్సిన్ ఎంతో కీలకమని, 14 ఏళ్లకు పైబడిన బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకుంటే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరవెల్లి అన్నారు.ఆదివారం అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి. నందు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అక్బర్ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ రూపొందించిన పోస్టర్‌ను ఆదివారం రఘునాథ్ వెరవెల్లి చేతుల మీదుగా బిజెపి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు బి. నందు, మొహమ్మద్ అక్బర్ రఘునాథ్ వెరవెల్లిని సాలువాతో సత్కరించారు. అనంతరం బీజేపీ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోడ జనార్దన్ హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రహీం భాయ్ రక్తదాన శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్య రాజు, జనరల్ సెక్రటరీలు మహేందర్, పడాల సాయి చరణ్, జాయింట్ సెక్రటరీలు గద్దం లక్ష్మణ్, శనిగారపు అభిరామ్, సెక్రటరీ వెంకటేశ్‌తో పాటు మణికాంత్, వినయ్, కార్తీక్, వాసు, రాజు, సాగర్, బన్నీ వెంకటేష్, సతీష్, ప్రశాంత్, సురేష్, రామ్ చరణ్, హరీష్, మాధవన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ , ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** భారత మాజీ ఉపప్రధాని బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను వాంకిడిలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చునార్కర్ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి అజేయ్ కుమార్ పాల్గొని జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.సర్పంచ్ జగజీవన్ రామ్ కృషి దేశాభివృద్ధికి, హరిత విప్లవానికి ప్రేరణనిచ్చిందని గుర్తుచేశారు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, యువకులు, పంచాయతీ సిబ్బంది వివిసంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాల యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యా రాణి, కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సుకన్యకు ఘన సన్మానం



**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** ఇటీవల విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన కలువల సుకన్యను రాంనగర్ 13వ వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆమె నివాసం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ జక్కినబోయిన మంజుల కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంజుల కుమార్ మాట్లాడుతూ సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన సుకన్య తన కృషితో జడ్జిగా ఎంపిక కావడం ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. ఆమె సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం సుకన్యతో పాటు ఆమె తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, నాయకులు రాజన్న, ప్రభాకర్, మహేందర్, శివ ప్రసాద్, మహిళా నాయకురాళ్లు మరియమ్మ, రోజా, లక్ష్మీ, పద్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కెరమెరిలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు వైభవంగా

**కెరమెరి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపీటీసీ, ఆత్మ కమిటీ సభ్యుడు గోగర్ల రాజయ్య, మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కోట్రంగే తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సుజాయిత్ ఖాన్, కుటికెల వెంకటస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ కుటికెల ఆనందరావు పాల్గొన్నారు. అలాగే దళిత సంఘ నాయకులు కంబాల వినేష్, సురేష్, సాయి, శ్రీనివాస్, పెందూర్ శ్యాంరావు, సేవా సమితి అధ్యక్షుడు పెందూర్ శ్రీనివాస్, మాజీ



మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ కుతుబొద్దీన్, సొంకంబ్లె మిలింద్, గ్రామ పటేల్ వద్దై సోనేరావు, వార్డు సభ్యుడు ఆత్రం రాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## హక్కుల పరిరక్షణలో, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో బి. జనక్ ప్రసాద్ చేసిన విశేష సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్

**లి ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు**

**లి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు నాయకుల శుభాకాంక్షలు**

**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కార్మికుల హక్కుల పరిరక్షణలో, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో బి. జనక్ ప్రసాద్ గారు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లభించడం గర్వకారణమని ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు శ్రీ జెట్టి శంకర్రావు అన్నారు. శ్రీరాంపూర్‌లోని ఐఎన్టియుసి యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనకె ప్రసాద్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా నాయకుడు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ, దశాబ్దాలుగా కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ, కార్మికులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన నాయకుడిగా బి. జనక్ ప్రసాద్ ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్‌గా ఆయన అందించిన సేవలు కార్మిక వర్గానికి ఎంతో మేలు చేశాయని తెలిపారు. న్యూఢిల్లీ లోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా ఏప్రిల్ 4, 2026న జిహెచ్ఆర్‌టి ఇండియా, వెల్బిక్ యూనివర్సిటీ, ఏఐయు యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన



కార్యక్రమంలో బి. జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, ప్రతినిధులు హాజరయ్యారు. ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, ఘనా దేశాల కాన్సులేట్ జనరల్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ యూనియన్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు బి. జనక్ ప్రసాద్ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సేవలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీమ్ రావు, కలవేని శ్యాం, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏ. రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, పి. మల్లారెడ్డి, ఆర్. గోపాల్ రెడ్డి, కే. మనోజ్, జీవన్ రావు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**లీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**రామగుండం, 5,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఆది వారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జగ్జీవన్ రామ్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం అనంతరం ఆధునిక భారత నిర్మా ణంలోనూ జగ్జీవన్ రామ్ గారి సేవలు అపా రమని కొనియాడారు. గొప్ప రాజకీయవేత్త గా సామాజిక సమానత్వం కోసం జీవితాం



తం కృషి చేసి, అనేక కీలక పదవులు నిర్వ హిస్తూ తనదైన ముద్ర వేశారన్నారు. బడు గు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయ మని తెలిపారు. రక్షణ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతను మరింత బలోపేతం చేశాయని అన్నారు. మహనీ యుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.



యూనిఫాం సేవల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాయుధ దళాల కు గౌరవం పెంచడంలో జగ్జీవన్ రామ్ గారి పాత్ర విశేషమని కొనియాడారు. ఆయన దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఆర్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జైపూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** జైపూర్ మండల కేంద్రంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు దళితులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పందుగ రాజన్న, సీనియర్ నాయకులు అంబల్ల రవి, అరిగెల శ్రీనివాస్, శీలం వెంకటేష్, ఇరిగిరాల మల్లేష్, వార్డు సభ్యులు గద్దల నవీన్ రాజు, సుందిల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జన ప్రసాద్ కు సన్మాన మహోత్సవం మరియు బ్రాంచ్ కమిటీ సమావేశం



**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** ఐఎన్టీయూసీ ఆధ్వర్యం లో సన్మాన మహోత్సవం మరియు బ్రాంచ్ కమిటీ సమావేశం ఈ నెల 6వ తేదీ సోమవారం రసూల్ పల్లెలో నిర్వహించనున్నట్లు ఐ ఎన్ టి యు సి కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కిందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ (హానరరీ డాక్టరేట్) అవార్డు లభించింది. ఈ డాక్టరేట్ ప్రదానం కార్యక్రమాన్ని జీహెచ్ఆర్టీ ఇండియా, వెల్బిక్ యూనివర్సిటీ, ఏఐయూ యూనివర్సిటీలు సంయుక్తంగా న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూ షన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో శనివారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టీయూసీ తరఫున జనక్ ప్రసాద్ కు ఘన సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ, బ్రాంచ్ కమిటీ, ఫిట్ కమిటీ నాయకులు మరియు ఐఎన్టీయూసీ కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హాజరుకావాలని జెట్టి శంకర్రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నేడు (ఏప్రిల్ 6న ) సోమవారం చెన్నూరు జాతీయ రహదారి ప్రాంతంలో గల రసూల్ పల్లెలో సాయంత్రం 5 గంటలకు జరుపబడుతుందని శంకర్రావు వివరించారు.

## వాంకిడి లో ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష మరియు శస్త్రచికిత్స శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, డాక్టర్ ప్రభాస్ ఫౌండేషన్ మరియు బివిఆర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ రఘునందన్ సహకారం అందించారు. శిబిరంలో మొత్తం 180 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 75 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ రోగులను మంచిర్యాల లోని బివిఆర్ కంటి ఆస్పత్రికి తరలించారు. వారికి రేపు శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్, సర్పంచ్ సతీష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జే పెంటు, మాజీ సర్పంచ్ తుకారం, యువజన మండల అధ్యక్షుడు రాకేష్, అశు, అశోక్, తుకారం, సంతోష్ తదితరులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారత మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధులు

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా**
**వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి**
**చింతగూడ చౌరస్తాకు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాగా నామకరణం చేయాలి**
**మున్సిపల్ అధికారు లను ఆదేశించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు**



**ఏప్రిల్ 5 సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ పట్టణంలోని చింతగూడ చౌరస్తా వద్ద కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యం లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతగూడ చౌరస్తాకు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాగా నామకరణం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అలాగే చింతగూడ చౌరస్తా అభివృద్ధికి రూ. 50 లక్షల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.త్వరలో పనులు ప్రారంభించి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల వెడల్పు కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రజలకు వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రజలందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ చైర్మన్ సాహిన్ సుల్తానా, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర రావు అలియా బేగం, గజ్జెల లావణ్య, చిప్పకుర్తి శ్రీనివాస్, కచ్చకాయల జ్యోతి, సుభాష్, జయదేవ్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన సిపిఐ కౌన్సిలర్లకు సన్మానం




**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ,సిపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది న వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లుకొడగాని సాంబయ్య, మద్దెల శంకర్,మినుగు ముని లను నాయకులు ఘనంగా సన్మానించారు.సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళవేన శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని కోరారు.అలాగే సిపిఐ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య,పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌల్, కాదండి సాంబయ్య,మామిడి గోపి,పెరక సంపత్, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సి పాల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం

**ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య**
**తీవ్ర అసహనం వ్యక్తం చేసిన శాసనసభ్యులు కోవ లక్ష్మి**



**ఏప్రిల్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసిఫా బాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసంలో పోలీసులు వారిని హౌస్ అరెస్ట్ చేశారు. ఖానాపూర్ మున్సిపాల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక వేళ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం అత్యంత దుర్మార్గమని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూబిబిబి ఖానాపూర్ వెళ్లడం లేదని స్పష్టంగా చెప్పినప్పటికీ తనను అక్రమంగా గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు ఎన్నికల్లో గెలవలేక ప్రతిపక్ష నాయకులను కట్టడి చేయాలనుకోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే కోవలక్ష్మి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఒక ఆదివాసీ ఎమ్మెల్యే మారుమూల ప్రాంతాలకి వెళ్లే సమయంలోకి పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వని ప్రభుత్వం.. ఇలాంటి ముందస్తు అరెస్ట్ లు చెయ్యడం సిగ్గుచేటు అని ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసారు.

## డీసీసీ సభ్యులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు.. పార్టీ బలోపేతమే లక్ష్యం




**మంచిర్యాల, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని డీసీసీ కమిటీ సభ్యులందరినీ జిల్లా పరిధిలోని మండలాలు, సిటీ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, నియమించబడిన సభ్యులు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మరింత దగ్గరగా మమేకమై, పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిర్ణయం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత చురుకుగా సాగి, కేడర్‌లో ఉత్సాహం పెరుగుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు

## ప్రజల సేవలో ముందుంటూ ఆదర్శప్రాయ సేవలు అందిస్తున్న ఆత్రం సక్కు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలోని తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆత్రం సక్కు గారు నిరంతరం కృషి చేస్తున్నారు. ఆదివారం రోజున జెండగుడా, అలిగూడా, లెండిగుడా గ్రామాల్లో మూడు బోర్లు వేయించి, స్థానిక ప్రజలకు తాగునీటి సరఫరాను మెరుగుపరిచారు. ఈ చర్య ద్వారా గ్రామ సమస్యలను గుర్తించి వాటికి సమాధానం చూపడంలో ముందడుగు వేసారు. గ్రామస్థులు మాట్లాడుతూ, ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న ఆత్రం సక్కు గారి కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, చందన్ శావ్, కాంగ్రెస్ నాయకులు జన్నవార్ పవన్ కుమార్, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలమడుగులో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**జన్నారం,ఏప్రిల్ 5,(ప్రజా జ్యోతి)**జన్నారం మండలం కలమడుగు గ్రామంలో ఆదివారం నాడు పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి కొలువు సందర్భంగా ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలను తీశారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి ఒక బోనం చొప్పున అందరూ బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులుగా కొనసాగుతుందని సంఘ పెద్దలు రాజాగౌడ్ శ్రీనివాస్ గౌడ్, కిషన్ గౌడ్ లు తెలిపారు.

# మల్లేపల్లి లక్ష్మయ్య జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**సమాజ మార్పు కోసం తన కలం ద్వారా చైతన్యాన్ని నింపారు ఆలోచనలతో సమాజాన్ని ముందుకు నడిపించారు**

**శ్రీరాంపూర్ లో ఘనంగా మల్లేపల్లి జయ- లక్ష్మయ్య లకు ఘనంగా పౌర సన్మానం**









**మంచిర్యాల, 5,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సోసియేషన్ అలాగే మూవ్‌మెంట్21 ఆర్ట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక ఉద్యమనేత, సీనియర్ జర్నలిస్ట్, సీడీఎస్ చైర్‌పర్సన్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మరియు మాతా రమాబాయి అంబేద్కర్ అవార్డు గ్రహీత శ్రీమతి మల్లేపల్లి జయ లకు ఆదివారం ఘనంగా పౌర సన్మానంను నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓ టు జీఎం అండ్ లైజన్ ఆఫీసర్ ఫర్ బీసీ ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మల్లేపల్లి లక్ష్మయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమాజ మార్పు కోసం తన కలం ద్వారా చైతన్యాన్ని నింపుతూ ఆలోచనలతో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ, భవిష్యత్‌లో సాధారణ ప్రజల జీవనం మరింత కష్టతరం కానుందని, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు కోసం కుల, మత, ప్రాంత భేదాలను పక్కన పెట్టి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దలిత్ బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) ఫౌండర్ ప్రెసిడెంట్ కొరివి వినయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఆదిలాబాద్ కె. శ్యామలాదేవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకే రవి, సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ముస్కి సమ్మయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు జి. శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ నాయకులు దేగల ప్రవీణ్, దారావత్ రాజేష్, నెలబోయిన కుమార్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ కే. ఆనంద్ కుమార్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండె రావు, బద్రి బుచ్చయ్య, ఐఎన్టీయూసీ నాయకులు కలవేని కుమారస్వామి, టీజీబీకేఎస్ సాయకులు బడికల సంపత్, పెట్టెం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కళాకారులు, యువత, పిల్లలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 5 ,( ప్రజాజ్యోతి ).** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత స్వతంత్ర ఉద్యమంలో విశేష సేవలు అందించారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం ఉప ప్రధానిగా దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, డిఈఓ భోజన్న, పరిశ్రమల జిల్లా మేనేజర్ నరసింహ రెడ్డి, యువజన క్రీడల శాఖ



అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధి కారులు, పలువురు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మల్లేపల్లి లక్ష్మయ్య దంపతులకు " సిక్కా" ఘన సన్మానం



**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సారధి మరియు సింగరేణి ముద్దుబిడ్డ అయిన శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్య, వారి ధర్మపత్ని శ్రీమతి మల్లేపల్లి జయ కు సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ (సిక్కా) తరపున ఆదివారం ఘన సన్మానంను నిర్వహించారు. శ్రీరాంపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మల్లేపల్లి జయ-లక్ష్మయ్య దంపతులకు పౌర సన్మానం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా సిక్కా ప్రతినిధులు కూడా పాల్గొని వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. సమాజానికి మల్లేపల్లి లక్ష్మయ్య గారు చేసిన సేవలు విశేషమని, తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతూ తెలంగాణ ఉద్యమానికి తోడ్పడిన వ్యక్తిగా ఆయన కీర్తి గడించారని కొనియాడారు. అలాగే శ్రీమతి మల్లేపల్లి జయ కూడా సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిక్కా నాయకులు, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం పోరాడిన మహానేత బాబు జగజీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ.



**మందమర్రి, ఏప్రిల్ 05 ( ప్రజాజ్యోతి ):** దళితుల హక్కుల కోసం విశేషంగా కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆర్‌టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, మైనారిటీ సంఘం నాయకుడు ఖలీముద్దిన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి లీడ్ క్యాప్ జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ గారి జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని, దళిత హక్కుల సాధనలో ఆయన చేసిన పోరాటం అపూర్వమని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో అత్యంత కాలం ప్రజాసేవ చేసిన మహానేతల్లో ఆయన ఒకరని గుర్తుచేశారు. మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ఇందిరా గాంధీ మంత్రివర్గంలో రైతుల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తుంగపిండి శంకర్, అయిందాల సాగర్, ఆది జాంబవ సంఘం నాయకులు దాసరి రాజనర్సు, బీదునూరి శంకర్, ఉప్పులేటి నరేష్, నెరువట్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం, తుంగపిండి శ్రీనివాస్, నందిపాట రవి, మాల సంఘం నాయకులు కనకం రవి, పల్లె నరసింహులు, యువజన సంఘం నాయకులు కనకం రాజు, కనకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరించింది

## కేసిఆర్ హయాంలోనే ఎస్సీల అభివృద్ధి

### తెలంగాణ భవన్ లో స్వతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్

**ఏప్రిల్ 5, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ భవన్ లో నిర్వహించినజూ స్వతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ పేరిట మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక దళితులను విస్మరించిందని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్ లు ఇచ్చే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు 25 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా ఇస్తానని,విద్యార్థులకు 5 లక్షల వరకు పారితోషికం ఇస్తామని మోసం చేశారన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం బదులుగా, ఎస్సీ వర్గాలకు చెందిన యువకులను కోదాడలో కర్ల రాజేష్,ఎర్ర రాజశేఖర్ లను హత్య చేశారని ఆరోపించారు. గురుకులాల్లో చదువుకుందామని వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం 128 మంది విద్యార్థులను చంపిందని,వందలాది విద్యార్థులకు విషాహారం పెట్టిందని గుర్తుచేశారు.ఇప్పటివరకు అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కోసం చేసిందేమీ లేదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తాళం వేసి బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాబు జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం పాటు ఎంపిగా పని చేసి, భారత్ పాక్ మధ్య జరిగిన యుద్ధం కాలంలో రక్షణ మంత్రిగా దేశం కోసం ఎంతో సేవ చేశారన్నారు, ఉప ప్రధానిగా పని చేసిన ఆయన



దేశంలోని అట్టడుగు వర్గాల పేదల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చిన పార్టీ కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.తొలి ముఖ్య మంత్రి కేసిఆర్ అడగకుండానే ఎస్సీలకు మూడెకరాల భూమి భూపంపిణీ చేశారన్నారు. ఎస్సీలకు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు 10 లక్షల రుణాలు పూర్తి సబ్సిడీతో ఇచ్చారని తెలిపారు. వందలాది గురుకుల పాఠశాలలు నెలకొల్పి నాణ్యమైన విద్య అందించారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కలలు నెరవేర్చేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ,మాజీ బిసి కమీషన్ మెంబర్ కిషోర్ గౌడ్,మాజీ టిఎస్పిఎస్సీ మెంబర్ సుమిత్రానంద్ బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ పై కాషాయపు జెండా





### మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న బీజేపీ, బి ఆర్ ఎస్ లు ఎమ్మెల్యే కు షాక్ ఇచ్చిన మున్సిపల్ ఫలితం

**ఖానాపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠకు తెరలేపిన ఖానాపూర్ మున్సిపల్ పీఠం ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసింది. బిజెపి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకొని ఉత్కంఠతకు తెరదించింది. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు వరసగా మూడుసార్లు వాయిదా పడడంతో రాష్ట్రంలోని సంచలనాలకు తెరలేపింది. మూడుసార్లు వాయిదా పడుతూ వస్తు ఉద్రిక్త పరిస్థితులకు దారితీసినప్పటికిని నాలుగోసారి చైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఆదివారంమధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ ఎన్నికల కేంద్రానికి రాగా, బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లతో వచ్చారు, అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ సైతం బిజెపి నుండి గెలుపొందిన నలుగురు కౌన్సిలర్లతో ఎన్నికల కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం మూడు పార్టీలకుకు చెందిన కౌన్సిలర్లకు ఎన్నికల కేంద్రంలో ఎన్నికల అధికారులు వారికి ప్రత్యేకంగా కేటాయించిన సీట్లలో కూర్చోగా ఎన్నికల అధికారులు 12 మంది కౌన్సిలర్లకు ఎన్నికలు జరిగే విధానాన్ని వివరిస్తూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించారు. మొత్తం12 మంది కౌన్సిలర్లులో బిజెపి నుండి చైర్మన్ అభ్యర్థిగా అంక మౌనిక ను బిఆర్ఎస్ నుండి వైస్ చైర్మన్ గా షేక్ హుస్సేన్ లను బిఆర్ఎస్ బిజెపిలో పొత్తులో భాగంగా బలపరిచి ప్రతిపాదించగా బిజెపి చైర్మన్ అభ్యర్థి అయిన అంకం మౌనికకు షేక్ షోయబ్ హుస్సేన్ కు చెరి7 ఓట్లు వచ్చాయి. చేతులెత్తి మద్దతును బిజెపి బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లు తెలపడంతో చైర్మన్గా అంక మౌనిక వైస్ చైర్మన్ గా షేక్ షోయబ్ హుస్సేన్లు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు యువరాజ్ మర్మాత్ సిపిఓ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణిలు ప్రకటించారు. ఎక్స్ ఆఫిషియో సభ్యునిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పటికిని కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థి అయిన రాజుర సత్యం కు రెండోసారి చైర్మన్ పీఠం కలిసిరాక 6 ఓట్లు వచ్చాయి. ఒక ఓటుతో అంక మౌనిక చైర్మన్గా, వైస్ చైర్మన్ గా షోయబ్ హుస్సేన్ గెలుపొందారు.

# మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆగ్రహం

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండన



**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు దాడి చేయడం పట్ల మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ, గజ్వేల్లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల్లో కేసీఆర్ ఫోటో పెట్టాలని ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నించారా అని ప్రశ్నించారు. అదే బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిబద్ధతకు నిదర్శనమని, పార్టీకి ఉన్న మంచి పేరును ప్రతిబింబిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాయిజంతో, అధికార మదంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలు విజ్ఞులు కావడంతో ఈ సంఘటనలను గమనిస్తున్నారని చెప్పారు.ఇలాంటి దుర్మార్గపు చర్యలను ప్రజలు తిప్పికొడతారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని నడిపెల్లి దివాకర్ రావు అన్నారు.

# బెజ్జూర్ లో భారీగాలి, దూళితో కూడిన వడ గండ్ల వాన బిభత్సం

### ఇండ్లపై రేకులు లేచి వడ్లు నిత్యవసర వస్తు వులు తడిసి తీవ్ర నష్టం నష్టపోయిన బాధితు లను వెంటనే ఆదుకో వాలి మాజీ సర్పంచ్ హనుమంతు



**ఏప్రిల్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని బెజ్జూర్ మండల కేంద్రంలోని అందుగులగూడ,, కుంటల మానేపల్లి గ్రామాల్లో భారీ గాలి తో కూడిన వడగండ్ల వానతో గ్రామాలలో తీవ్ర నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. ఒకేసారి గాలిదూళి తో వడగండ్ల వర్షం రావడంతో ఇండ్లపై రేకులు లేచి ఇంట్లో ఉన్న వడ్లు,బియ్యం,పప్పులు కందులు, జొన్నలు, గోధుమలు తదితర వస్తువులు, బట్టలు,తడిసి ముద్ద అయ్యాయని, తీవ్ర ఆందోళన చెందుతున్నా రు. ఉదయం నుండి గ్రామపంచాయతీ కార్యదర్శులు,సర్పంచు లు వారి గ్రామలలో సందర్శించి, పరామర్శించి ధైర్యంగా ఉండండి అధైర్యా పడవద్దని భరోసా కల్పించారు నష్టపోయినా బాధితులకు నష్ట పరిహారం అందేవిదంగా పై అధికారుల నివేదికలు పంపించి వారి దృష్టికి తీసుకు వెళ్లి సహకరిస్తా మన్నారు. నష్టపోయిన బాధితులైన ఆలం భూచ్చి రామ్,ఎనుక రవీందర్ కు అదేవిధంగా అందుగుల గూడ, కుంటల మానిపల్లి గ్రామానికి చెందిన నైతం విలాస్, తిరుపతి,గంగారాం, జాలుపతి, నరేష్, నందారం, సంతోష్, సుమన్, సాంబయ్య లను నష్టపరిహారం అందించి వెంటనే ఆదుకోవాలని మాజీ సర్పంచ్ కుమారం హన్మంతూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు,కార్యదర్శులు తది తరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణే లక్ష్యం: వంగరి ప్రవీణ్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధమని, దాని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్ అన్నారు.ఆదివారం కాగజ్‌నగర్ మండలంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాస్ నాగేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భట్టుపల్లి గ్రామానికి చెందిన బాసిక సత్యనారాయణను సిర్పూర్ నియోజకవర్గ కమిటీ సభ్యుడిగా, ఈస్‌గాం గ్రామానికి చెందిన గగన్ రాయ్‌ను కాగజ్‌నగర్ మండల కమిటీ సభ్యుడిగా నియమించారు.అనంతరం వంగరి ప్రవీణ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు పారదర్శక పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఎవరూ దుర్వినియోగం చేయకుండా కాపాడాలని సూచించారు.ప్రజల్లో చట్టంపై అవగాహన పెంపొందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే అధికారులు ప్రజలకు సమయానికి సరైన సమాచారం అందించేలా బాధ్యతగా వ్యవహరించాలని, చట్టాన్ని పక్కదోవ పట్టించకుండా ప్రజాహితం కోసం కట్టుబడి ఉండాలని సూచించారు.

## బాల్క సుమన్ హౌస్ అరెస్ట్



**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**ఖానాపూర్‌లో జరగనున్న మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు ఆదివారం క్యాతనపల్లిలోని ఆయన నివాసంలో గృహనిర్బంధం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.గృహనిర్బంధం అనంతరం తన నివాసంలో మీడియాతో మాట్లాడిన సుమన్, ఖానాపూర్‌లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా అక్కడి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ఛైర్మన్ ఎన్నికను అడ్డుకోవడం సరికాదని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా అధికారాన్ని వినియోగించడం అనర్థమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా మందగించిందని, రౌడీ రాజకీయాలు ప్రోత్సహం పొందుతున్నాయని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి తెచ్చి వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి పారదర్శకంగా పాలన కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సూచించారు.అలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి సమాధానం చెబుతారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ పార్టీకి ఒక్క స్థానం కూడా దక్కదని జోస్యం చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో నిలబడలేదని విమర్శించారు.

## తాళ్ల పేట ముస్లిం మైనార్టీ నూతన కమిటీ ఎన్నిక



**దండేపల్లి, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి)**మండలంలోని తాళ్లపేట ముస్లిం మైనార్టీ గ్రామ కమిటీని ఆదివారం జామా మసీదులో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ ముస్తఫా, ఉపాధ్యక్షులుగా ఖాదర్, ప్రధాన కార్యదర్శిగా దావూద్ ఖాన్, సంయుక్త కార్యదర్శిగా శరీఫ్, క్యాషియర్ గా హైదర్ ఖాన్, ముఖ్య సభ్యులుగా ఉస్మాన్ ఖాన్ (జామా మసీదు అధ్యక్షులు), షఫీయొద్దీన్( మస్జిద్- ఏ - ఫాతిమా అధ్యక్షులు), అలీమ్ ఖాన్ ( ఖబ్రస్తాన్ కమిటీ అధ్యక్షులు), సోహైల్ ఖాన్ ( యూత్ కమిటీ అధ్యక్షులు)ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రంజాన్ నెలలో హాఫీజ్ లకు రెండు మసీదులకు రూ. 10 వేల చొప్పున అందిస్తానన్నారు. శుభ, అశుభ కార్యాలకు రూ. 5 వేల చొప్పున ప్రతి కుటుంబానికి అందిస్తానన్నారు. రెండు మసీదులు, ఈద్గా, ఖబ్రస్తాన్ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. ఎన్నికల అధికారిగా సీనియర్ జర్నలిస్ట్ నిజాం వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు భక్తవర్ ఖాన్, యూసుఫ్ ఖాన్ నిహాల్ ఖాన్, నజీర్ మన్సూర్, షేక్ సాదిక్, మాలిక్ ఖాన్, సందాని, రషీద్ ఖాన్, అలీ ఖాన్, మహబూబ్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, సాదిక్ బాబా, తాజ్ బాబా, బాబాఖాన్, ముజాహిద్, షబ్బీర్, షంషీర్, జాఫర్ ఖాన్, షేక్ సద్దాం, రాజ మహమ్మద్, మహబూబ్, హనీఫ్, రఫీక్, తాజ్, షేక్ ముస్తఫా, తదితరులు ఉన్నారు...

## చెన్నూరు గురుకులంలో ఘటనపై స్పష్టత

**జోనల్ ఆఫీసర్ సిహెచ్. గిరిజ**

**మంచిర్యాల, 5 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో శనివారం రాత్రి జరిగిన ఘటనపై జోనల్ ఆఫీసర్ శ్రీమతి సిహెచ్. గిరిజ ఆదివారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థినుల నుండి పూర్తి వివరాలు సేకరించినట్లు ఆమె తెలిపారు.ఇద్దరు బాలికల మధ్య ఉన్న వ్యక్తిగత మనస్పర్థల కారణంగానే ఈ ఘటన చోటుచేసుకున్నదని, ఇందులో మేనేజ్మెంట్‌పై తప్పు మోపడం సమంజసం కాదన్నారు. సంఘటన జరిగిన సమయంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది, కొంతమంది పేరెంట్ కమిటీ సభ్యులు పాఠశాల లోనే ఉన్నారని తెలిపారు.బాలికలు మాటల తగువులో ఉన్న సమయంలో, ఒక బాలిక ఆవేశంతో ద్రావణం సేవించినట్టు సమాచారం అందిందన్నారు. వెంటనే ఉపాధ్యాయులు స్పందించి చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారని, అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు.ప్రస్తుతం బాలిక ఆరోగ్యం స్థిరంగా ఉండి, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసిన తర్వాత తల్లిదండ్రుల సంరక్షణలో ఇంటికి పంపినట్టు తెలిపారు.చిన్న విషయాన్ని అతిశయంగా ప్రచారం చేయడం వల్లే ఈ ఘటన పెద్దదిగా మారిందని, ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉన్నందున ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ఈ అంశంపై అనవసర ప్రచారం జరుగుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.ఈ మేరకు జోనల్ ఆఫీసర్ ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.

## నేడు మంచిర్యాలలో ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**నేడు (6వ తేదీ) మంచిర్యాలలో నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్య టన నేపథ్యంలో వాయిదా వేయబడినట్లు పేర్కొన్నారు. ఈ నెల 6న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ జిల్లా బాసర, ఆదిలా బాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామాల్లో ముఖ్యమంత్రి పర్యటన ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేసినట్లు తెలిపారు.తదుపరి నుంచి ప్రజావాణి కార్యక్రమం య థావిధిగా కొనసాగుతుందని, ప్రజలు మరియు దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## బి జె పి, బి ఆర్ ఎస్ కార్యకర్తల సంబరాలు



**జన్నారం,ఏప్రిల్5(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో బి జె పి, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం నాడు ఖానాపూర్ మున్సిపాలిటీ లో బి జె పి, బి ఆర్ ఎస్ కూటమిగా ఏర్పడి మున్సిపల్ చైర్మన్ గా బి జె పి అభ్యర్థి అంకం మౌనిక,వైస్ చైర్మన్ గా బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎం డి షోయబ్ హుస్సేన్ గెలుపొందడంతో కూటమి పార్టీ శ్రేణులు అధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో టపాకాయలు కాలుస్తూ, స్వీట్లు ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఉత్సాహంతో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం బి జె పి, బి ఆర్ ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం: కోవ లక్ష్మీ



క్రీడలు మానసిక దోహదపడతా యని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. కెరమెరి మండలం అగర్వాడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూరిత పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం, స్థానిక సర్పంచ్ వాడ్గురే రోజా-సోనాజీ, కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, సాకడ సర్పంచ్ తుంరం లచ్చు, మెట్టపిప్రి సర్పంచ్ కుడ్మేత కొద్దు, నాయకులు, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ప్రవీణ్ కుమార్

**ఏప్రిల్ 5, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ భవన్ లో నిర్వహించినజూ స్వతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ పేరిట మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక దళితులను విస్మరించిందని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్ లు ఇచ్చే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు 25 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా ఇస్తానని,విద్యార్థులకు 5 లక్షల వరకు పారితోషికం ఇస్తామని మోసం చేశారన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం బదులుగా, ఎస్సీ వర్గాలకు చెందిన యువకులను కోదాడలో కర్ల రాజేష్,ఎర్ర రాజశేఖర్ లను హత్య చేశారని ఆరోపించారు. గురుకులాల్లో చదువుకుందామని వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం 128 మంది విద్యార్థులను చంపిందని,వందలాది విద్యార్థులకు విషాహారం పెట్టిందని గుర్తుచేశరు.ఇప్పటివరకు అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కోసం చేసిందేమీ లేదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తాళం వేసి బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాబు జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం పాటు ఎంపిగా పని చేసి, భారత్ పాక్ మధ్య జరిగిన యుద్ధం కాలంలో రక్షణ మంత్రిగా దేశం కోసం ఎంతో సేవ చేశారన్నారు, ఉప ప్రధానిగా పని చేసిన ఆయన



దేశంలోని అట్టడుగు వర్గాల పేదల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చిన పార్టీ కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.తొలి ముఖ్య మంత్రి కేసిఆర్ అడగకుండానే ఎస్సీలకు మూడెకరాల భూమి భూపంపిణీ చేశారన్నారు. ఎస్సీలకు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు 10 లక్షల రుణాలు పూర్తి సబ్సిడీ తో ఇచ్చారని తెలిపారు. వందలాది గురుకుల పాఠశాలలు నెలకొల్పి నాణ్యమైన విద్య అందించారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కలలు నెరవేర్చేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ,మాజీ బిసి కమీషన్ మెంబర్ కిషోర్ గౌడ్,మాజీ టిఎస్పిఎస్సీ మెంబర్ సుమిత్రానంద్ బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్టి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి పట్టించుకోరూ..!

సీఎం గారూ...
మహారాజ శ్రీ... ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి,
తెలంగాణ రాష్ట్ర సీఎం గారూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసిన "పీపుల్స్ మార్చ్ పాదయాత్ర" మూడే ళ్లు పూర్తి చేసు కుంటున్న తరుణంలో మీరు నేడు ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో పర్యటిస్తు న్నారని తెలుసుకున్నాను. నేను నేరడిగొండ మండలంలోని కుప్టి కడెంన దిని. నేరడిగొండ, ఇచ్చోడ మండలాల పరిధిలోని రెండు గుట్టల మధ్యలో రెండు వాగుల నుంచి ఎప్పుడు కడెం నీటితో జల జల మంటూ ప్రవహిస్తూ ఉంటాను. ఇక్కడ రెండు గుట్ట లను కలుపుతూ ఆనకట్ట నిర్మిస్తే సుమారు 6.22 టీఎంసీల నీటిని ఉపయోగంలోకి తీసుకురావచ్చని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అంచనా వేసింది. ఈ ప్రాజెక్టుకు మోక్షం లభిస్తే బోథ్, ఇచ్చోడ, నేరడిగొండ, సిరికొండ, గుడి హత్నూర్ మండలాలకు చెందిన రైతులకు వర ప్రదాయిగా మారు తుందని, కడెం ప్రాజెక్ట్ మరింత సేఫ్ గా ఉంటుందని అప్పటి ప్రభుత్వం భావించింది.

**స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత...**

నా నియోజక వర్గంలో రైతన్నలు వర్షాధారం పై ఆధా రపడి పంటలు సాగు చేస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నా ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇక్కడి రైతాంగం ఎన్నో ఆశలు పెట్టుకుంది. ప్రతి ఏటేటా కురుస్తున్న వర్షాలకు 18 టీఎంసీలు నీరు వృథాగా



సముద్రం పాలవుతుంది. శ్రీంసాగర్ ప్రాజెక్టు అధికా రులు రూ. 1 కోటి వ్యయంతో సర్వే చేశారు. 394 మీటర్ల స్థాయిలో రూ 744 కోట్ల వ్యయంతో 5.32 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్, 3 మెగావా విద్యుత్ ఉత్పత్తి చేసే జలాశయం నిర్మించాలని ప్రతిపాదించారు. సమగ్ర ప్రాజెక్టు సర్వే (డిపిఆర్) ను రూపొందించి గత కేసీఆర్ ప్రభుత్వానికి అధికార యంత్రాంగం అందించింది. కుప్టి ప్రాజెక్ట్ నిర్మిస్తామని అసెంబ్లీ సాక్షిగా నాటి మాజీ సీఎం కేసీర్ ప్రకటించారు. టెండర్లు వేయలేదు. అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావ్ ఇచ్చోడ పర్యటనలో భాగంగ కుప్టి వద్ద కొబ్బరికాయ కొట్టి, పనులు ప్రారంభిస్తామని చెప్పి చేతులు దులుపుకుని రైతుల ఆశలను వమ్ము చేశారు.

**60 వేల ఎకరాలకు సాగు నీరు..**

కుప్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే నా నియోజకవర్గ పరిధిలోని బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ, సిరికొండ, గుడిహత్నూర్ మండలాల పరిధిలో సుమారు 60 వేల ఎకరాలకు సాగు నీరు అందుతాయి. రెండు కాలాల పంటలు సాగు అవుతాయి. దీంతో నా రైతన్నల రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయి.

**మీ నోటా కుప్టి ప్రాజెక్ట్ మాట..**

తొమ్మిదిన్నర ఏళ్ల కేసీఆర్ పాలన పూర్తి



అయింది. మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కుప్టి ప్రాజెక్ట్ ను నిర్మించి అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఎన్నికల ప్రచారంలో భాగంగా 15.11.2023 న బోథ్ లో హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కు జై కొట్టి ప్రజలు పట్టం కట్టారు. మీ పాలన రెండేళ్ల నాలుగు నెలలు అవుతుంది. కుప్టి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి పిప్పిరి గ్రామంలో జరుగనున్న బహిరంగ సభలో ప్రసంగించి, నెరవేరుస్తానని, అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపుతారని, వాగ్దానం చేస్తా రని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నాను. మీ ప్రజా పాలనలో రాష్ట్రం ఎంతో ప్రగతి బాటలో పయనిస్తుందని ఎందరో అంటు న్నారు. నావిషయంలో మీరు న్యాయం చేస్తారని నమ్మకం ఉంది. తొందరగా టెండర్లు వేసి, నిర్వాసిత రైతులకు నష్ట పరిహారం ఇప్పించి, ప్రాజెక్ట్ నిర్మాణానికి మోక్షం కల్పిస్తారని ఆశిస్తూ.. సెలవు తీసుకుంటున్నాను.

ఇట్లు
భవదీయ
కడెం నది కుప్టి ఇచ్చోడ, నేరడిగొండ
ఇచ్చోడ టౌన్ : ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)
వ్యాస కర్త. నరాల రాజేశ్వర్ జర్నలిస్ట్ ఇచ్చోడ

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మిని పోలీసుల హౌస్ అరెస్ట్

**తీవ్ర అసహనం వ్యక్తం చేసిన శాసనసభ్యులు కోవ లక్ష్మి**



**ఏప్రిల్ 5, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఆసిఫా బాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసంలో పోలీసులు వారిని హౌస్ అరెస్ట్ చేశారు. ఖానాపూర్ మున్సిపాల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక వేళ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడం అత్యంత దుర్మార్గమని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూబిబిబి ఖానాపూర్ వెళ్లడం లేదని స్పష్టంగా చెప్పినప్పటికీ తనను అక్రమం గా గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు ఎన్నికల్లో గెలవలేక ప్రతిపక్ష నాయకులను కట్టడి చేయాలనుకోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే కోవలక్ష్మి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఒక ఆదివాసీ ఎమ్మెల్యే మారు మూల ప్రాంతాలకి వెళ్లే సమయంలోకి పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వని ప్రభుత్వం ఇలాంటి ముందస్తు అరెస్ట్ లు చెయ్యడం సిగ్గుచేటు అని ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసారు.

## లక్ష్మణ చందా ఏపీవో ప్రమీలను సస్పెండ్ చేయాలి

**లక్ష్మణ్ చందా, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి అలెపు పీటర్ అఖిల భారత మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పి స్వరూప మాట్లాడుతూ గతంలో ఖానాపూర్ ఏపీఓగా పనిచేసిన ప్రమీల అనేక అవినీతి ఆరోపణలకు మారు పేరుగా మోగిన ఈమె సోషల్ ఆడిట్ ద్వారా అనేక అవినీతి అక్రమాలు బయటికి వచ్చాయి. రుజువు అయినప్పటికీ జిల్లా అధికారులు కుమ్మక్కై ఇటువంటి వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడం మర్మం ఏమిటని మహిళా సంఘం జిల్లా కమిటీ ప్రశ్నించడం జరిగింది.గతంలో చేసినటువంటి పనులను చూపించి అవినీతికి పాల్పడుతున్న ఏపీవో ప్రమీల ని సస్పెండ్ చేయాలి ప్రశ్నించే వారిపై ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నటువంటి ఈ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి గతంలో పెద్దపెద్ద ఆరోపణాలు ఉన్నప్పటికీ ఎటువంటి ఉద్యోగ స్థానానికి అర్హురాలు కాదని అఖిల భారత మహిళా సమైక్య జిల్లా కమిటీ కార్యదర్శి పి స్వరూప లక్ష్మి పార్టీ కార్యదర్శి అల్లెపు పీటర్ సురేష్ తదితరులు ప్రకటనలో పేర్కొన్నారు.

## చిన్న బుగ్గారంలో పశువైద్య శిబిరం

**ముమ్మరంగా ఎఫ్ఎండి వ్యాక్సినేషన్**



**నేరడిగొండ, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారం గ్రామంలో ఆదివారం పశువులకు ఎఫ్ఎండి (గాలి కుంటు) నివారణ టీకాలను ముమ్మరంగా వేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ.. పశువులకు ప్రాణాంతకమైన గాలికుంటు వ్యాధిని నివారించాలంటే సకాలంలో టీకాలు వేయించడం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. ఎఫ్ఎండి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను రైతులకు వివరిస్తూ, ప్రతి పశుపోషకుడు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకో వాలని సూచించారు. ఈ వ్యాధి పట్ల అజాగ్రత్తగా ఉంటే పశువుల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పాల దిగుబడి తగ్గి రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకన్న, కూన సురేష్తో పాటు పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జననేత జగ్జీవన్ రామ్

**-అణగారిన వర్గాల ఆశాజ్యోతి**
**-సమ సమాజాన్ని ఆకాంక్షించిన ఆదర్శప్రాయుడు**
**-బోథ్ అంబేద్కర్ యువజన సంఘం**



**బోథ్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సభ్యులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు భారత తొలి దళిత ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప ఆదర్శవాది అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. అలాగే స్థానిక విద్యాలయాల్లోని అసమానతలను మొదలుకొని యూనివర్సిటీ లవరకు స్థానిక రాజకీయాలను మొదలుకొని ఢిల్లీ ని శాసించే రాజకీయ అసమానతల వరకు అడుగడుగునా ప్రశ్నిస్తూ పరిష్కరిస్తూ రాబోయే తరాలకు దిశానిర్దేశం చేసిన దార్శనికుడని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంది ప్రవీణ్, సంఘం నాయకులు జెల్ల నారాయణ , జెల్ల ఆనంద్ కుర్మే మహేందర్ ,ఎలుక రాజు, బిక్కు గంగయ్య, కలిగేటి లక్ష్మణ్,చాట్ల ఉమేష్,పసుల చంటి,లింగంపెల్లి సంతోష్,ఎర్రోళ్ల సతీష్,,మగ్రి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బాసర పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 5 ,( ప్రజాజ్యోతి ).**రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులతో కలిసి ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేపటి ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత ప్రదేశాల్లో భద్రతా అధికారులకు వివరించారు. అనంతరం ఆలయ ఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి, అధికారులకు వారి బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భద్రతా విభాగం అధికారులు మాట్లాడుతూ, ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను కచ్చితంగా నిర్వర్తించాలని, పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామా రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**-నివాళులు అర్పించిన బోథ్ ఎమ్మెల్యే**



**నేరడిగొండ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా నెరడిగొండ నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన బాబుజీ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ప్రతాప్, వెంకటేష్, శ్రీను, విలాస్, ఉత్తమ్, సంతోష్, అశోక్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో మకాం వేసి పగడ్బందీ వ్యూహంతో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎన్నికలు

**ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్న ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**



**ఖానాపూర్ ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి)** ఎన్నికలు రెండుసార్లు వాయిదా పడి 4వ తేదీ శనివారం మూడోసారి నిర్మల్ జిల్లా ఖా నాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు ఉద్రుతంగాసాగి శాంతి భద్రతలకు పోలీసులకు సవాలుగా మారి స్వల్ప లాటి చార్జికి దారి తీసిన సంఘటన పునరావృతం కాకుండా ఆదివారంకు వాయిదా పడడంతో ఎలాగైనా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఉద్దేశంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఖానాపూర్ లోనే ఆదివారం ఉదయంనుంచి మాఖం వేసి పట్టణంలోని పలు ముఖ్య రహదారులను దిగ్బంధనం చేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషిచేసిన వైనాన్ని పట్టణ ప్రజలు హర్షించారు ఎఎస్పీ సాయి కిరణ్ అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డిలతో పాటు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ సర్కిల్ ఎస్ హెచ్ ఓ లతో పాటు సుమారు 200 మంది పోలీసులు మోహరింపజేసి పూర్తిస్థాయి బందోబస్తుతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాన్ని కట్టుదిట్టం చేసి ఎన్నికల సందర్భంగా కేవలం12 కౌన్సిలర్లను ఎక్స్ అఫీషి ఓటరుగా ఎమ్మెల్యే బొజ్జపటేల్ సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ పౌర సంబంధాల శాఖచే జారీచేసిన అక్రిడేషన్ కార్డు కలిగిన పాత్రికేయులకు అవకాశాలు కల్పించి ప్రశాంత వాతావరణంలో శాంతియుత పద్ధతిలో ఎన్నికలను సజావుగా నిర్వహించడంతో ఎన్నికల అధికారులు పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు శనివారం జరిగిన సంఘటనకు నిరసనగా ఆదివారం రోజు బిజెపి బి.ఆర్.ఎస్ బంద్ పిలుపు సైతం శాంతిభద్రతలకు దోహదం చేసింది ఏదేమైనా జిల్లాలో ఎలాంటి క్లిష్ట పరిస్థితులైన శాంతి భద్రతల దృశ్య ఎదుర్కొని సత్తా చాట డం వల్లే జాతీయ స్థాయిలో నిర్మల్ జిల్లా పోలీసులకు ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ద్వారా అరుదైన గౌరవం దక్కింది

## డబ్బా గ్రామంలో అభివృద్ధి పనులు రవాణా సౌకర్యాలకై గ్రావెల్ రోడ్ లు ప్రారంభం

**సర్పంచ్ దోంగ్రి సంతోష్**



**ఏప్రిల్5,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి: ప్రజాజ్యోతి:** కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో 1వ వార్డు నుంచి పలు వార్డుల్లో గ్రావెల్ రోడ్లు వేసేందుకు శ్రీకారం చుట్టారు. ప్రతి వార్డుకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు వార్డు సభ్యులతో కలిసి కృషి చేస్తామని,సర్పంచ్ దోంగ్రి సంతోష్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు అంగోలా చిలుకయ్య, అద్దాల శ్రీకాంత్, సుకుదేవ్, గ్రామ పెద్దలు,యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పైరాడ సాంబశివరావు పదవి విరమణ కార్యక్రమంలో

**పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే హరీష్ రావు**



**ఏప్రిల్ 5, సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కాగజ్ నగర్ మండలంలో ఉన్న పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులు పైరాడ సాంబశివరావు పదవి విరమణ కార్యక్రమానికి సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు పాల్గొని పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ... పదవి విరమణ పొందిన పైరాడ సాంబశివరావు శేష జీవితం సుఖప్రదంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు

## పి. ఆర్. టి. యు నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి )** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో ఆదివారం పి.ఆర్. టి.యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్. బాబుజగ్జీవన్ రామ్ చౌక్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ఆదిలాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నరసింహా స్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు డి.గోవర్ధన్,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**జిల్లాలో ఘనంగా బాబు జాగ్జీ వన్ రామ్ జయంతి వేడుకలు**





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** మాజీ ఉప ప్రధాని, బాబు జగ్ జ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాన్య కుటుంబంలో జన్మించిన జగజ్జీ వన్ రామ్, దేశంలోనే అత్యధి కకాలం పార్లమెంటేరియన్‌గా ఉండి రక్షణ, కార్మిక, వ్యవసాయ శాఖల మంత్రిగా ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లు, ఇతర వ్యసనాలకు బానిస కాకుండా, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని, సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నుంచి మార్గదర్శకత్వం పొందాలని కోరారు. యువత కోసం ప్రభుత్వం పాలిసెట్, ఐటీఐ వంటి వివిధ వృత్తి విద్యా కోర్సులతో పాటు, విదేశీ విద్య కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ నిధి వంటి పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పీఎంఈజీపీ, ముద్రా లోన్ల వంటి పథకాల ద్వారా రాయితీతో కూడిన రుణాలు అందిస్తోందని వివరించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, పాడి పశువుల పంపిణీ, సోలార్ ఫామ్స్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎస్సీ వర్గానికి చెందిన న్యాయవాదులకు శిక్షణ, స్టై పెండ్ అందిస్తున్నామని, అలాగే ఎల్పీఎస్ భూములకు బోర్లు, విద్యుదీకరణ పనులు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు అవకాశాలని సద్వినియోగం చేసుకొని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆదిలాబాద్‌లో సుమారు 2000 ఎకరాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రాథమిక సర్వే పూర్తయిందని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నవి మానాశ్రయ నిర్మాణ పనులు మరో రెండు మూడు నెలల్లో ప్రారంభమవుతాయని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గ్రీన్ ఛానల్ ద్వారా లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. దళిత యువతకు బ్యాంకుల ద్వారా త్వరితగతిన రుణాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్థానిక ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా చిత్రపటానికి, జగ్జీవన్ రామ్, అంబేద్కర్, పూలే దంపతుల విగ్రహాలకు, జగ్జీవన్ రామ్ కూడలిలోని విగ్రహం వద్ద కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, ఈడి మనోహర్, డిఎం అండ్ హెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పొత్తు వల్లే మున్సిపల్ పీఠం చేజారింది అన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**అధికార పార్టీ దుందుడుకు చర్య ఖానాపూర్ ప్రాంత ప్రజల అభీష్టం మేరకే కలిశాం**

**బిజెపి బీఆర్ఎస్ నాయకులు**

**రితీష్ రాథోడ్ జాన్సన్ నాయక్ ల వెల్లడి**



**ఖానాపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కి అక్రమ మార్గంలో పత్రం పొత్తులతో పట్టణ మున్సిపల్ పీఠం చేజారిందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆరోపించారు అయినప్పటికీ పట్టణ అభివృద్ధికి తాము హామీ ఇచ్చిన మేరకు 12 వార్డులను పనులు చేసి తీర్థమన్నారు ఈ మేరకు బిజెపి టిఆర్ఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు రతీష్ రాథోడ్ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయకులు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దుందుడుకు చర్య పట్టణ ప్రజల అభీష్టం మేరకే పొత్తులో భాగంగా చైర్మన్ వైస్ చైర్మన్ పీఠాలను దక్కించుకున్నామని ఇది తమ విజయం కాదని పట్టణ ప్రజల విజయమేనని ప్రకటిస్తూ అభివృద్ధికి కేంద్రం నుంచి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని బిజెపి నాయకులు రితీష్ రాథోడ్ తెలిపారు పట్టణాభివృద్ధికి తమ వంతు కృషి కూడా ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ అన్నారు. పట్టణ మున్సిపాలిటీలో చైర్మన్ వైస్ చైర్మన్‌ల పదవి తగ్గించుకున్న సందర్భంగా బిజెపి టీఆర్ఎస్ పార్టీలు సంబరాలను జరుపుకున్నారు

## మధుర లబానాలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**-మధుర లబానా సమాజం పిలుపు**




**నేరడిగొండ ఏప్రిల్ 05 : ప్రజా జ్యోతి** నేరడిగొండ మండలంలో నిర్వహించిన మధుర లబానా జాతిని ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆ జాతి ప్రజలందరూ సిద్ధం కావాలని మధుర లబానా సమాజ జిల్లా అధ్యక్షుడు సాబ్లే అమర్ సింగ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో, వారికి వినతిపత్రం (మెమోరాండం) అందజేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ మాట్లాడుతూ.. మధుర లబానా జాతి పడుతున్న ఇబ్బందులను, వారి న్యాయమైన డిమాండ్‌ను ముఖ్యమంత్రికి స్వయంగా వివరించడానికి ఇది ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. సమస్త మధుర లబానా జాతి సోదరులు, నాయకులు మరియు యువకులు రేపు పెద్ద ఎత్తున పిప్రి గ్రామానికి చేరుకుని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఐక్యతతో మన హక్కులను సాధించుకుందామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## సిరికొండ అభివృద్ధి నా లక్ష్యం అంటున్న గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రే



**సిరికొండ మండలం ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు 14 లక్షలు మంజూరు చేయడం జరిగింది బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అడిగజెండర్ గారు వచ్చే భూమి పూజ చేయడం జరిగింది రోడ్లు డ్రైనేజీలు కలవట్లు ప్రారంభించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వాడ వాడ అభివృద్ధి చేస్తామని చెప్పారు సందర్భంలో గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రే ఉపసర్పంచ్ తోకల రాజు వాడ నెంబర్ బియ్యాల రాజేశ్వర్ సందీప్ ముత్తెపు శివశంకర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాసరలో ఆర్జిత సేవలు రద్దు..



శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానము

504 101

RC.No.G/127/2026.

**బాసర ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** బాసర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం బాసర ఆలయంలో 225 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలోని అమ్మవార్లకు అభిషేక సేవ నిర్వహించి అనంతరం మధ్యాహ్నం వరకు కుంకుమార్చన, అక్షరాభ్యాస పూజలు, సత్యనారాయణ వ్రతాలు, నిలిపివేస్తున్నట్లు తెలిపారు. భక్తులు గమనించి సహకరించాలని ఆలయ అధికారులు ప్రకటనలో కోరారు.

# బాసర ఆలయ పునర్నిర్మాణకి 225 కోట్లు కేటాయించడం హర్షనీయం



**ఒకేసారి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతే ఎమ్మెల్యే రామరావ్ పటేల్**

**బాసర ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బాసర ఆలయ పునర్నిర్మాణం మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం 225 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు జీవో విడుదల చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం తన నివాసంలో ప్రభుత్వం జీవో విడుదలచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరినప్పటికీ అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర విషయంలో రెండుసార్లు అధికారులతో సమీక్ష నిర్వహించడం, ఒకేసారి 225 కోట్లు నిధుల విడుదల చేయడం పట్ల ఆయనకు నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు చెప్పారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన అమ్మవారి పుణ్యక్షేత్రం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి దృష్టి సారించడాన్ని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారన్నారు. 225 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం, రాజ గోపురాల నిర్మాణం, కోనేరు ఆధునికరణ, రోడ్ల విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ కు 327 కోట్ల నిధులు ఖర్చవుతాయని తనికెళ్ల ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ కంపెనీ అంచనాలు తయారు చేసిందన్నారు. అమ్మవారి క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు శంకుస్థాపనకు రావడం, తన మనవడికి అక్షరాభ్యాసం ఇక్కడే చేయించడం ఆనందంగా ఉందన్నారు. గత పాలకులకు కనువిప్పు కలిగేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమానికి పెద్ద మొత్తంలో భక్తులు తరలి రావాల్సిందిగా కోరారు. అనంతరం భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సీనియర్ నాయకులు సాంప్లీ రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము మాట్లాడుతూ బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. పదేపదే శాసనసభలో ప్రస్తావించడం, ముఖ్యమంత్రిని కలవడంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో గత పది సంవత్సరాల కాలంలో బాసర ఆలయ అభివృద్ధిని పట్టించుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యమన్నారు.

# నేడు రాష్ట్రముఖ్యమంత్రి పర్యటన ట్రాఫిక్ ఆంక్షలు

**ఉదయం 9 నుండి సభ పూర్తయ్యే వరకు ట్రాఫిక్ ఆంక్షలు**

**ఇచ్చోడ నుండి పిప్పిరి గ్రామం వరకు "వన్ వే" అమలు.**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**అదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నేడు నిర్వహించనున్న బహిరంగ సభను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ యాంత్రంగం ఆంక్షలను విధించారు. అదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి సభ పూర్తయ్యే వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని డిఎస్పీ తెలిపారు. ప్రజలు, వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని ఆయన కోరారు. సభకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు ఇచ్చోడ నుండి పిప్పిరి వరకు "వన్ వే" విధానం అమలు చేసామని చెప్పారు. నిర్మల్ వైపు నుండి వచ్చే వాహనాలు జాతీయ రహదారి మీదుగా బోథ్ ఎక్స్ రోడ్, పోచ్చరా ఎక్స్ రోడ్, సోనాల, బజార్ హత్నూర్ మార్గం ద్వారా పిప్పిరి సభాస్థలికి చేరు కోవాలని సూచించారు. సభకు వచ్చే ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇచ్చోడ బస్టాండ్ నుండి దిగ్నూర్, గంగా పూర్, లక్ష్మీ నాయక్ తండ మార్గం ద్వారా పార్కింగ్ ప్రదేశానికి చేరుకొని సభాస్థలికి వెళ్లాలని, పిప్పిరి, అడేగామ కే, గిర్నూర్ గ్రామాలలో వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయకుండా, సభాస్థలి వద్ద కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే నిలపాలని స్పష్టం



చేశారు. అడేగామ కే, పిప్పిరి, గిర్నూర్ గ్రామాల ప్రజలు తమ పశువులను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీలైనంతవరకు ఉదయం ఎనిమిది గంటల లోపు వ్యవసాయ పనులు పూర్తిచేసుకుని పశువులను తరలించాలన్నారు

## ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా అంకం మౌనిక మహేందర్, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక.



**ఖానాపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక మహేందర్, వైస్ చైర్మన్‌గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్‌లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక మహేందర్, వైస్ చైర్మన్ గామహమ్మద్ సోయా హుస్సేన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు ధ్రువీ కరణ పత్రాలు అధికారికంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమారి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్, ఉపసర్పంచ్**



**నేరడిగొండ, ఏప్రిల్ 05:** ప్రజాజ్యోతి నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న,ఉపసర్పంచ్ ఆడెపు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, కుల వివక్ష నిర్మూలనకు బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం ఆయన పోరాడిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, డాక్టర్ రాజు యాదవ్, శ్రీరామోజీ నారాయణ, బద్ధం రమణారెడ్డి, వివిన్ రాజు, పి. దమ్మయ్య, శ్రీధర్, వి. వినోద్ మరియు వార్డు సభ్యులు బి. సాయికిరణ్, మాల రవి, సంబు బ్రహ్మయ్య, రమణయ్య తదితరులు పాల్గొని బాబుజీ సేవలను స్మరించుకున్నారు.

## సీఎం బాసర పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



**బాసర ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఆదివారం బాసర ఇ ఓ కార్యాలయంలో భద్రతా అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించి, అభివృద్ధి పనులు, భద్రతా చర్యలపై సూచనలు ఇచ్చారు. ప్రతి అధికారి తన విధులను కచ్చితంగా నిర్వర్తించాలని, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.